విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- కావలి డిఎస్పీ వెంకట రమణ

విశాలాంధ్ర - కావలి : సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కావలి డిఎస్పీ వెంకట రమణ హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పేకాట, కోడి పందాలు నిర్వహించిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు100 ద్వారా గాని, పోలీస్ వారి నంబర్లకు గాని తెలియజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కావలి పట్టణంలో కళుగోళమ్మ జాతర సందర్భంగా పెండెం సెంటర్ నుండి కళుగోళమ్మ గుడి వరకు ట్రాఫిక్ నిబంధనలు విధించామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ, రెండవ పట్టణ ఇంచార్జి సిఐ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీకటి జీవో భోగిమంటల్లో దగ్ధం

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కావలి టీడీపీ కార్యాలయం ఎదుట భోగి పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఇటీవల ప్రభుత్వం మొండి వైఖరితో అమలుపరిచిన చీకటి జీవో నెం.1 కాపీలను భోగిమంటల్లో కాల్చి బూడిద చేశారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి... అనే నినాదాలతో కార్యాలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన సైకో పాలనగా ఉందని, నలుగురు కలిసి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలు లేకుండానే ఇటువంటి జీవోలను అమలు పరుస్తున్నారని, మొన్నటి రోజున "ఛలో కావలి" కి దళితులు పిలుపునిస్తే కావలి పట్టణంలో ఎన్నడూ చూడని విధంగా వేలాదిగా పోలీసులను దింపారని, అంతమంది పోలీసు లు అవసరం ఉందా? అని ప్రశ్నించారు. దళితులపై మారణ హోమాన్ని సృష్టిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, యేగూరి చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు పాల్గొన్నారు.

మొదటి సీటు నాయి బ్రాహ్మణులకు కేటాయించడం అభినందనీయం

విశాలాంధ్ర - కావలి : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మెదటి ఎమ్మెల్యే సీట్ నాయి బ్రాహ్మణులకు ఇస్తామని ప్రకటించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు టూరి బాలగురుస్వామి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు సీట్ కేటాయించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణా టీడీపీ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ లకు రెండు తెలుగు రాష్ట్రాలలోని నాయీ బ్రాహ్మణులు ధన్యవాదములు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాయీ బ్రాహ్మణలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే అని, మొట్ట మెదటిసారి మా జాతికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ప్రకటించిన పార్టీ టీడీపీ అని, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీ దే అని అన్నారు. బీసీలు అభివృద్ధి చెందుతున్నారన్నా, అన్ని రంగాలలో బీసీలు ముందుకు వెళ్తున్నారు అంటే అది టీడీపీ వల్లే అని ఘంటా పథంగా చెప్పవచ్చన్నారు. టీడీపీని చంద్రబాబునాయుడి నాయ కత్వం ని తాము నమ్ముతున్నామని, రెండు రాష్ట్రాలలోని తమ నాయీ బ్రాహ్మణ జాతి మొత్తం ఆయన వెంటే నడుస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని చంద్రబాబు నాయుడిని కోరుతున్నామన్నారు.

ఇంటింటా భోగి మంటలు పల్లెల్లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని అన్ని,తూర్పు యర్రబల్లి ,కొండాపురం ,కొమ్మి ,సాయి పేట , పల్లెల్లో ఇంటింటా భోగి మంటలు సంక్రాం తి సంబరా లు ఘ నంగా జరుపు కున్నారు. భక్తిశ్రద్ధల తో పూజలు సంక్రాం తి పండుగ సంద ర్భంగా మొదటి రోజున భోగి పండుగను ప్రజలు అర్ధరాత్రి నుంచే భోగి మంటలు వేయడం ప్రారంభించారు.చీకట్లను పార దోలి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ ప్రజలు ప్రతి ఇంటీ ముంగిట భోగి మంటలు వేశారు. పిల్లలు పెద్దలు వృద్ధులు అనే తేడా లేకుండా నడిరేయి నుంచి భోగి మంటలను వేశారు. ఆడవాళ్లు వాళ్ళ ఇంటి ముంగిట రంగు రంగుల రంగవల్లులు తీర్చి దిద్దారు. భోగి పండుగతో భోగభాగ్యాలు కలగాలని పూజలు చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎస్ఐ

విశాలాంధ్ర- కొండాపురం: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కొండాపురం ఎస్సై షేక్ ఖాజావలి తెలిపారు. మండల పరిధిలోని తూర్పు యర్రబల్లి గ్రామం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ట్రస్టు ఆధ్వర్యంలో యువత నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ఎస్సై ప్రారభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతో యువత ఉల్లాసంగా ఉంటారన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. వీటితో పాటు ఉన్నత చదువులు చదువుకుని సొంత గ్రామాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఎర్రబలి యువత పాల్గొన్నారు.

కోవూరు లో ఘనంగా భోగి సంబరాలు

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు మండలంలో మకర సంక్రాంతి పర్వ దినాన్ని పునస్కరించుకొని శనివారం పెద్ద ఎత్తున భోగి మంటలను పలు గ్రామాల్లో వేశారు. ఈ సందర్భంగా మహిళలు రంగ వల్లుల ద్వారా వారి నైపుణ్యతను చాటుకొన్నారు. కొత్త పిండి వంటలు, నూతన ఉత్తేజాముతో ప్రతి కుటుంబం లో హిందూ సంప్రదాయం పాటించి మొక్కులను తీర్చుకొన్నారు. పోతి రెడ్డి పాలెం, ఇనమడుగు వేగూరు, లేగుంటపాడు, పడుగుపాడు తదితర గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది.

ప్రజలకు బొల్లినేని సంక్రాతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- నెల్లూరు: మకర సంక్రాతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంతో జరుపు కోవాలని ఉదయగిరి నియోజ క వర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్య కర్తలకు, శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంక ట రామారావు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలు సిరి సంపదలతో తెలుగు వారు ఎక్కడ ఉన్న సంక్రాతి పండుగను ఘనంగా జరుపు కోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు రంగవల్లి కార్యక్రమంలు ఘనంగా జరుపు కోవాలని, కుటుంబ సభ్యుల నడుమ పండుగను సంతోషం గా జరుపు కోవాలని కోరుకుంటూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడి

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు జిల్లా వింజమూరులోని గుండెమడగల మార్గంలో విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడులు ఇద్దరు వ్యక్తులని అదుపులోకి తీసుకొని 8,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలపై ఎస్ ఐ జంపాని కుమార్ ఉక్కుపాదం మోపుతామన్నారు.

కోవూరు లో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు

విశాలాంధ్ర- కోవూరు: మకర సంక్రాతికి ప్రతి ఏడాది జరిగే ఎడ్ల పందే లలో భాగంగా కోవూరు కొత్తూరు లో శనివారం ఎడ్ల పందేలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం 34 టీములు పోటీ జరిగింది. విజేతలకు బహుమతులు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ వెంకటేశ్వర్లు రావు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి, ఎఎంసి చైర్మెన్ పచ్చి పాల రాధయ్య, డిఎస్పి వీరాంజనేయ రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ మల్లికార్జున్ రెడ్డి,వైసీపీ నాయకులు వేమారెడ్డి వినీత్ రెడ్డి, కాటం రెడ్డి దినేష్ రెడ్డి, జుబేర్, అనూప్ రెడ్డి, ఉప సర్పంచ్ అహమ్మద్ మోషా, ప్రజా ప్రతినిధులు, స్థానిక కార్య కర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు వారి ముఖ్యం గా రైతాంగానికి పెద్ద పండగలు అయిన సంక్రాంతి పండగలను ప్రజలు సంతోషంగా జరుపు కోవాలని ఆత్మకూరు శాస న సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు శనివారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి పెద్ద స్థానమే ఉందని బంధుమిత్రులతో కలిసి సంతోషంగా విందు వేడుకలు చేసుకుంటూ సంక్రాంతి పండగను జరుపుకోవడం ఆనవాయితీ అని ఆయన అన్నారు.రైతులు లోగిళ్లు, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని సత్కరించిన పీఎంపీ అసోసియేషన్ నేతలు

విశాలాంధ్ర - నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటిం గ్ శాఖ మంత్రి కాకా ణి గోవర్ధన్ రెడ్డిని శనివారం, నెల్లూ రు, డైకస్ రోడ్డులోని క్యాంపు కార్యాల యంలో దుశ్శాలువాతో, పీఎంపీ 60 వసంతాల వేడుక మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా రాష్ట్ర పీఎంపీ కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ పీఎంపీ 60 వసంతాలు వేడుక తాడేపల్లిగూడెంలో జరిగిన విషయం గురించి, పీఎంపీలు చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు గురించి, కేంద్ర పీఎంపీ అనుబంధ సంస్థగా మన రాష్ట్రంలో ఎవరికీ ఇబ్బంది కలుగకుండా నూతనంగా లికమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనే పేరును అధికారికంగా రిజిస్టర్ చేశారని తమను, తమ సేవలను గుర్తించాలని మంత్రికి విన్నవిం చుకున్నారు. అనం తరం మంత్రి కాకాణి మాట్లాడుతూ ప్రజాఆరోగ్య సంక్షేమ పథకా లలో పీఎంపీలను భాగస్వామ్యం చేస్తానని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదప్రజలకు మీ ప్రాథమిక వైద్య సేవలు ఎంతో అవసరమని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ గౌరవా ధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పి.ఎం.పి నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జెమ్స్, ఐ కేర్ మిషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

విశాలాంధ్ర-జలదంకి : సంక్రాంతి పండుగ సందర్భంగా ఐ కేర్ మిషన్, జలదంకి జెమ్స్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ కేర్ మిషన్ అధ్యక్షుడు వడ్డె శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా జలదంకి యువకులు, సాఫ్ట్ వేర్, ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరు కలిసి ఇతరులకు ప్రాణదానం చేసే రక్తదాన శిబిరాన్ని నిర్వహించటం గొప్ప విశేషమని, ఇలా గ్రామాలలో అందరు రక్తదానం చేయటం ద్వారా మరొకరి జీవితాల్లో వెలుగు నింపుతున్నారని అన్నారు. జలదంకి జెమ్స్ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతిసారి సంక్రాంతి పండుగ మాత్రం జలదంకిలో రక్తదాన శిబిరంతో మొదలౌతుంది అని అన్నారు. మొత్తం 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల రెడ్ క్రాస్ కార్యదర్శి వాక హజరత్ రెడ్డి, కోశాధికారి పువ్వాడ సురేష్ కుమార్, జలదంకి జేమ్స్ నిర్వాహకులు ,వల్లంరెడ్డి బాబుల్ రెడ్డి, సురే పవన్ కుమార్ రెడ్డి, వల్లంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రామాల శ్రీకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కూరపాటి శ్రీనివాసులురెడ్డి, వల్లంరెడ్డి జగదీష్ , సునీల్ కుమార్ రెడ్డి , శ్రావణ్ కుమార్ , సురేష్ , మనోజ్ కుమార్, మణి, రెడ్ క్రాస్ సిబ్బంది నచ్చికేత్, శేషమ్మ, నయుం , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు: టిడిపి

విశాలాంధ్ర - నెల్లూరు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రవ్యాప్తంగా వేలమంది మహిళలు అత్యాచారాలు, దాడులకు గురయ్యారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులి అన్నారు. నియోజకవర్గ మహిళా కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు మండలం లోని విక్కిరాలపేట గ్రామంలో శనివారం మాటమంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి మహిళ లందరికీ తియ్యటి మాటలు చెప్పి ఎన్నో ఆశలు చూపాడని, అధికారం లోకి వచ్చాక అక్క చెల్లెమ్మ లను నిలువునా మోసం చేశాడన్నారు. ఇంట్లో చదివే పిల్లలందరికీ అమ్మ ఒడి ఇస్తానని మాయ మాటలు చెప్పి, ముఖ్యమంత్రి అయ్యాక మోసం చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఒక చేతితో డబ్బులు ఇచ్చి మరో చేతితో లాగేసుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో డ్వాక్రా రుణాలు, పసుపు కుంకుమ లాంటి పథకాలతో ఆడపడుచులను చంద్రబాబు నాయుడు గారు కంటికి రెప్పలా చూసుకున్నారని గుర్తు చేశారు. మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక కేవలం మాటలు తప్ప మహిళలకు చేసిందేమీ లేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, ఇతర పన్నులు ఏ స్థాయిలో పెంచేశారో మహిళలు ఆలోచించాలన్నారు. మహిళలంతా మరోసారి జగన్ మాయలో పడవద్దని, ప్రస్తుత అరాచకాలపై పదిమందికి చెప్పి వారి చేత కూడా టిడిపికి ఓట్లు వేయించాలని నాగేశ్వరరావు కోరారు. మళ్లీ చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య మాట్లాడుతూ మహిళా సత్తా ఏమిటో రాబోయే ఎన్నికల్లో జగన్‌కు చూపించాలన్నారు. చంద్రబాబు నాయుడు, ఆడపడుచులను తోబుట్టువుల్లా చూసుకున్నారని, మళ్లీ ఆయన్ని ముఖ్యమంత్రి చేసుకునేలా కష్టపడదామని మహిళలకు సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, మహిళా కార్యకర్తలు మన్నం శైలజ గంగవరపు రోజా రాణి, చవిడిపోయిన పద్మ, మన్నం కోటమ్మ, ఎస్ఆర్ఐ వై. అనిత, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు గంగవరపు రవి, గంగవరపు పెద్ద బ్రహ్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం చేస్తూ, పట్టుబడ్డ టీడీపీ నాయకుడు

రూ.లక్ష 7వేలు జరిమానా విధించిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు మండలం పంటపాళెంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి విద్యుత్ చౌర్యం చేస్తుండడంతో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో విద్యుత్ చౌర్యం చేస్తున్నట్లు గుర్తించి,1లక్ష ఏడువేల రూపాయల జరిమానా విధించారు. తమను అడిగే వారు ఎవరూ లేరన్న ధీమాతో టీడీపీ మండల అధ్యక్షుడు యథేచ్ఛగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు స్థానికులు తెలిపా రు. పక్కా సమాచారంతో విద్యుత్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి, బహిరంగంగా పట్టుకున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ముఖ్య నేత పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి విద్యుత్ చౌర్యం చేస్తూ పట్టుబడడం, మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. టీడీపీ మండలాధ్యక్షుని నిర్వాకాన్ని చూసిన స్థానిక ప్రజలు "ఔరా" అని ముక్కున వేలేసుకున్న పరిస్థితి ఏర్పడింది.

ఉప రాష్ట్రపతిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని వారి నివాసంలో ఆత్మకూరు నియోజ కవర్గ మాజీ శాసన సభ్యు లు కొమ్మి లక్ష్మయ్య నాయుడుతో పాటు విజయ డెయిరీ డైరెక్టరు చీరు సుబ్బరాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నెల్లూరులో కొనసాగుతున్న సౌండ్ పొల్యూషన్ ఫ్రీ కోసం పోలీసు ఆపరేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అధిక శబ్దాలు వచ్చే సైలెన్స ర్ బిగించిన వాహ నాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కు పా దం మోపుతున్నారు. ఇప్పటికే గతంలో 173 సౌండ్ వచ్చే సైలెన్సర్లని రోడ్డు రోలర్ కింద వేసి పోలీసులు తొక్కించారు. తీరు మారని కొందరు ఆకతాయిలు ఇంకా భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్‌లు వాడుతున్నారు. ఇలాంటి వారి తాట తీస్తామని సైలెన్సర్ పీకేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎస్పి విజయరావు ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో అధిక శబ్దాలు వచ్చేలా సైలెన్సర్ లు బిగిస్తే కఠిన చర్యలు తప్పవు అంటున్న ట్రాఫిక్ పోలీసులు శనివారం అయ్యప్ప గుడి సమీపంలో ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దాలు వచ్చేలా సైలెన్సర్‌లు బిగించిన వాహనాలను, అధిక శబ్దాలతో స్పీకర్లు పెట్టి నడుపుతున్న ఆటోలను గుర్తించి చట్ట పరంగా చర్యలు తీసుకున్నారు. నెల్లూరు నగరంలో ఆటోలో స్పీకర్లు పెట్టి అధిక శబ్దాలు చేస్తే భారీగా జరిమానాలు అప్పటికే విధించారు. వినకుంటే వాహనాలు సీజ్ చేస్తామని, ద్విచక్ర వాహనదారులు కూడా నిబంధనలకు అనుగుణంగా నడుచు కోవాలని అధిక శబ్దాలు చేసి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. యుద్ధ విమానాలు బాంబులు జార విడిచినట్లు వున్నట్లుండి 'ధాం ధాం' అని శబ్దాలు వచ్చే సైలెన్సర్లు బిగించుకుని తిరుగుతున్న కొందరు ఆకతాయిలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇలాంటి వారిని కూడా గుర్తించి తొందర్లోనే వారి ఆట కట్టిం చేదానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఇటువంటి ఆకతాయిలుకు, సమాజం పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న వారికి రాజకీయ నాయకులు కానీ ఇతర ఉన్నతాధికారులు కానీ సపోర్టు చేయవద్దని పోలీస్ విధులకు భంగం కలిగించవద్దని ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: ప్రజాసమస్యలపై అలుపెరగని విదంగా పోరాటం చేస్తున్న జాతీయ దినపత్రిక విశాలాంధ్ర క్యాలండర్ ను ఆవిష్కరించడం ఆనందకరంగా ఉందని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. మండలం లోని మండలప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో వలేటి వారి పాలెం విశాలాంధ్ర 2023 వసంవత్సరం నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విశాలాంధ్ర పత్రిక నిజాలను నిర్భయంగా తమపాఠకులకు చేరవేస్తున్న పత్రిక అన్నారు. ప్రజల పక్షాన నిలబడి విమర్శనాత్మక వార్తలు అందించడంలో విశాలాంధ్ర దినపత్రిక ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కందుకూరు నియోజకవర్గం పరిశీలకుడు కొమ్మూరి కనకారావు, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, యస్ ఐ సుదర్శన్ యాదవ్, సర్పంచ్ లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆదాయం రూ.10,99,163

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు వచ్చిన ఆదాయం 10, 99, 163 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 9, 450 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 21,760రూ, తలనీలాల ద్వారా రూ 43, 375, వాహన పూజల ద్వారా రూ.5,580, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,69,300లు స్థల పురాణం ద్వారా రూ.1,100, రూము అద్దెలు ద్వారా రూ.13,310, కవర్లు ద్వారా రూ.4,800 లడ్డూ ప్రసాదం ద్వారా 1,56,730 రూపాయలు, అన్న ప్రసాదాల ద్వారా 4,24,758 రూపాయలు, ఇతర విరాళాల రూ.49,000 మొత్తం 10,99,163 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

-పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరా మంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్ర మం 243వ రోజున 11వ డివిజన్ సరస్వతి నగర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్లిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, భోగ భాగ్యాలను తీసుకు రావాలని అభిలాషించారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయి ఉంటాయని, ప్రజలందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ అందజేత

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలోని మాల కొండశ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో మాల కొండ దేవ స్థానం కార్య నిర్వాహణాధికారి కె.బి. శ్రీనివాసరావుకి విశాలాంధ్ర క్యాలెండర్‌ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేకరి యం. రత్తయ్య పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద పట్టణ నిరాశ్రయుల కేంద్రం లో భోగి పండగ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కోలా రవి సుప్రియ ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు, 20 మంది పురుషులకు చీరలు పంచెలు అందజేయడంతో పాటు, మంచి రుచికరమైన పండుగ వంట కాలతో నాన్ వెజిటేరియన్ భోజనంతో అన్నదానం చేశారు. కోలా రవి, సుప్రియ కుమారుడు కుమార్తె బాల అచ్యుత్ పర్ణికలు కుటుంబ సభ్యులు ఆదరణ లేని నిరాశ్రయులకు దుస్తులు అందించారు. కోవిడ్ టైం నుండి మూడు సంవత్సరాల పైబడి పట్టణ నిరాశ్రయుల కేంద్రం వారికి, న్యూ లైఫ్ హెచ్ఐవి ఎయిడ్స్ కేంద్రం కోవూరు వారికి కొత్త దుస్తులు, అవసరమైన ప్రొవిజన్స్ అందజేస్తున్న హెల్త్ అసిస్టెంట్ కోలా రవిని, వారి సతీమణి ఆర్టీసీ లో ఫార్మాసిటీగా సేవలందిస్తున్న కోలా సుప్రియను ఉద్యోగ సంఘ నాయకులు చేజర్ల సుధాకర్ రావు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవసేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు ఎ. పరిమళ రిటైర్డ్ హెల్త్ అసిస్టెంట్, ఆర్. విశ్వనాథం రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్, తోట మురళి క్యాటరింగ్ అధినేత , పట్టణ నిరాశ్రయుల కేంద్రం డైరెక్టర్ సుందరం పాల్గొన్నారు.

జగన్ ను ఇంటికి సాగనంపండి

- ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-నెల్లూరు: రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, ప్రతిపక్షాలను ఇబ్బందులు పెట్టడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ లిఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ను వ్యతిరేకిస్తూ కందుకూరులోని టీడీపీ కార్యాల యంలో శనివారం తెల్లవారుజామున భోగిమంటలు వేసి, జీవో కాపీలను తగలబెట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే సైకో దిగిపోవాల్సిందేనని, మళ్లీ సైకిల్ అధికారంలోకి రావాలని అన్నారు. వైసీపీ నేతలు తప్ప మరెవ్వరూ ర్యాలీలు సభలు పెట్టకూడదన్న కుట్రతోనే జీవోను తీసుకువచ్చారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నేతలు అనుమతి తీసుకుంటున్నా పోలీసులు ర్యాలీకి అనుమతించడం లేదని, అదే వైసిపి నేతలు ఎలాంటి అనుమతి తీసుకోకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నా పోలీసులు అదనపు భద్రత కల్పిస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు జగన్ పాదయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఉంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేయగలిగేవారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అవినీతిని, అక్రమాలని ఎవరు ప్రశ్నించకూడదన్న ఉద్దేశంతోనే జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సైకో లక్షణాలున్న ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదన్నారు. చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడు తుందని, ప్రజలు పార్టీకి మద్దతు ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాంతో పాటు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షు డు వడ్డేళ్ళ రవిచంద్ర, పట్టణ పార్టీ నాయకులు రత్తయ్య, పొన్నగంటి వెంకట్రావు, ముప్పవరపు వేణు, కల్లూరి శైలజ, సరిత పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న సంక్రాంతి సంప్రదాయాలు

విశాలాంధ్ర - లింగసముద్రం : మారిన కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో చోటు చేసుకున్న గణనీయమైన అభివృద్ధి, మార్పులు చేర్పులు భారతీయుల అలవాట్ల లోను, సంప్రదాయాలలోను, వేష ధారణ లోను, ఆచార వ్యవహారాలలో కూడా మార్పులను తీసుకొని వచ్చాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను దృష్టి లో ఉంచుకొని మకర సంక్రాంతి కి నెల రోజులు ముందుగానే పండుగ నెల ప్రారంభమవుతుంది. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం నుంచి సంక్రాంతి పండుగ నెల ప్రారంభ మవుతుండగా, ఆ రోజు నుంచి ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరచి రంగులు వేయిస్తారు. ప్రతి రోజు ఇళ్ళ ముందు కళ్ళాపి చల్లి పలు రకాల రంగులతో ముగ్గులను తీర్చిదిద్దుతారు. నెల రోజులు పాటు హరి దాసుల సంకీర్తన ఆలాపనలు సూర్యోదయానికి ముందే వినిపిస్తూ ప్రతి ఒక్కరూ నిద్ర లేచి విధంగా ఉంటాయి. డు,డు బసవన్నల నృత్యాలు, గంగిరెద్దుల ఆట,పాటలు, పగటి వేష గాళ్ల ఆటలు ప్రజలను రంజింప చేసే విధంగా ఉంటాయి. అయితే ప్రస్తుత కంప్యూటర్ యుగంలో అవేమీ నేటి తరం వారికి కనిపించడం లేదు. అయితే మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామంలో హరిదాసు ఒకరు మోటార్ సైకిల్ మీద అక్షయ పాత్ర పెట్టుకొని పుర వీధుల్లో తిరుగుతూ కనిపించారు. వయస్సు మీద పడినా కూడా సంప్రదాయాలను వదలి వేయలేక ఈ విధంగా మోటార్ వాహనం పై తిరుగుతున్నట్లు ఓంకారం విలేకరులకు తెలిపారు. పాత తరం వారు ఆచారాలను, సంప్రదాయాలను వదిలేసినట్లు అయితే, భవిష్యత్ లో ఇలాంటి హరిదాసు కూడా కనిపించడం కష్టమని తెలుస్తోంది.

నెల్లూరు రూరల్ లో మరో 'ఆధ్యాత్మిక యజ్ఞం'

మార్చి 26, 27, 28 తేదీల్లో ఇరుకళల పరమేశ్వరి జాతరకు నిర్ణయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశంలో వేద పండితులు సూచనలు అందించారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో మరో ఆధ్యాత్మిక యజ్ఞానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి సంబంధించి జాతర చేసేందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు నిర్ణయించారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత నెల్లూరు నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ జాతరను నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో దేవస్థాన అధికారులు, వేద పండితులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెద్ద వేడుకగా ఈ జాతరను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి గ్రామ జాతరకు సంబంధించి ప్రత్యేకంగా వేద పురోహితులను కూడా ఈ మహత్తర యజ్ఞంలో భాగస్వాములను చేయనున్నారు. మొత్తం మూడు రోజులు పాటు జరగనున్న జాతరలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేద మంత్రాలతో పరిసర ప్రాంతాలు మారుమోగనున్నాయి. గ్రామ దేవతకు జాతర జరిపించాలని పలువురు ప్రముఖులు సూచనతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అంగరంగ వైభవంగా ఈ జాతర సాగనుంది. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి గిరి కృష్ణ, పలువురు వేద పురోహితులు పాల్గొన్నారు.

మాలకొండదేవస్థానంను దర్శించుకున్న సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ను కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, మార్కాపురం సబ్ కలెక్టర్ మాధవన్ కుటుం బసమేతంగా శనివారం స్వామిని దర్శించు కున్నారు. ఆలయ అధికారి కె.బి.శ్రీనివాస రావు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించు కున్న వారికి వేదపండితులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయంలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, దేవస్థానం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు, తహశీల్దార్ సుందరమ్మ, ఆర్ ఐ కుంచాల నర్సయ్య, సిబ్బంది ఇరుపని నారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లా బక్షుకు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్పేట మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు వారి ఉదార స్వభావం మరోసారి చాటుకున్నారు.మానవత్వం తో ఆర్థిక ఇబ్బందు ల్లో ఉన్న అల్లాబక్ష కుటుంబానికి విరాళాలతో కొంత ఆర్థిక సాయం అందిం చారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 16వ వార్డు పరిధిలోని పడమటి వీధి వెస్ట్ స్కూల్ సమీపంలో నివసిస్తున్న అల్లాబక్షు, షాకిర భార్యాభర్తలకు ఇద్దరు ఆడపిల్లలు ఓ అబ్బాయి. అల్లా బక్షు చికెన్ షాప్ లో పనిచేస్తూ వచ్చిన మూడు, నాలుగు వందల సంపాదనలోని కుటుంబం పోషించుకుంటూ ఎంతో సంతోషంగా గడుస్తూ ఉండగా ఇంటి యజమాని అల్లాబక్షు కు ఇటీవల మూడు నెలల క్రితం ఓ గడ్డ ఏర్పడి చీము కారుతూ ఉండడంతో నెల్లూరుకు వెళ్లి పరీక్షలు చేయించుకోవడం తో అతనికి క్యాన్సర్ అని నిర్ధారించారు. మందుల సహాయంతో ఇల్లు గడవడం కష్టం గా మారి సహాయం కోసం వేడుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూర్ నియోజకవర్గ సచివాలయం ఉద్యోగులు మరియు వాలంటీర్స్ తమ ఎంప్లాయిస్ యూనియన్ తరఫున 10,000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలి , జిల్లా యూనియన్ నాయకులు రఘు,మస్తాన్ 16వ వార్డ్ వాలంటీరు షైదుల్ల అందరూ కలిసి అల్లబక్షు కుటుంబానికి అందజేశారు. అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తమ సచివాలయం ఎంప్లాయిస్ తరఫున తమ వంతుగా ఇప్పటి వరకు చాలా వరకు సహాయం చేస్తున్నామని తమ సచివాలయం ఎంప్లాయిస్ అందరి ఇక్యమత్యంతో అందజేస్తున్నామని తెలిపారు.

భోగి పండుగ సంబరాల్లో మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భోగి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తన నివాసంలో భోగి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఈ భోగి పండుగ సకల భోగ భాగ్యాలను, సుఖసంతోషాలను అందించాలని ఆయన ఆ కాంక్షించారు.

హక్కులను హరించే జీవో నెంబర్ 1 రద్దు చేయాలి

భోగి మంటల్లో జీవో ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర-జలదంకి: ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని గట్టుపల్లిలో సీపీఐ నాయకులు దమ్ము దుర్గాబాబు శనివారం జీవో ప్రతులను భోగి మంటలో వేసి దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ప్రజా స్వామ్యపై నిర్బంధంగా ఉన్న చీకటి జీవో అని జీవో నెంబర్ 1 లో రహదారులు, వీధుల్లో ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదని1861 బ్రిటిష్ కాలం నాటి పోలీసు సెక్షన్ 3 ఇచ్చిన అధికారాలతో సెక్షన్ 30 నిర్బంధాన్ని తీసుకురావటం ప్రజా ఉద్యమాలను ప్రజాస్వామిక శక్తులు గొంతు నొక్కడమేనన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశ పౌరులను అణగదొక్కడానికి జీవో నెంబర్ 1 తెచ్చారని, బ్రిటిష్ వారు దేశం విడిచి వెళ్లిపోయారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ జీవోను అమలు చేయటం దారుణం అన్నారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తోందన్నారు. ఉద్యమకారులపై కేసులు పెడుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాలరాస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే నిర్బంధ చీకటి జీవో నెంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

మండల ప్రజలకు మకర సంక్రాతి శుభాకాంక్షలు: ఎంపీటీసీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మకర సంక్రాతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంతో జరుపు కోవాలని వలేటివారిపాలెం మండల ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర శనివారం తెలిపారు. పాడి పంటలు సిరి సంపదలతో తెలుగు వారు ఎక్కడ ఉన్న సంక్రాతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు అన్నారు. మహిళలు రంగవల్లి కార్యక్రమంలో ఘనంగా జరుపుకోవాలని, కుటుంబ సభ్యుల నడుమ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

కోవూరు కలుజు బ్రిడ్జి నిర్మించండి..

రాజ్యసభ సభ్యులు బిఎంఆర్‌కు వినతి

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు కు కూత వేట దూరంలో ఉన్న కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసం ఇటీవల పార్టీలకు అతీతంగా పోరాటాలు, దీక్షలు చేపట్టిన సంగతి పాఠకులకు తెలిసిందే.. ఈ క్రమంలో బీసీ నాయకులు, జిల్లా అధ్యక్షులు పలమల శ్రీహరి, కోవూరు నియోజకవర్గం వర్గం బీసీ సంక్షేమ సంగం అధ్యక్షులు సోమా గోపాల్ కొందరు కలిసి ఎంపీ బీద మస్తానరావును శనివారం కలిసి బ్రిడ్జిని మంజూరు చేయించాలని వినతి పత్రం ద్వారా కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం కు పంపుతామన్నారు. దీంతో పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఫుట్‌బాల్ విజేతలు లిటిల్ ఇంగ్లాండ్

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని ఇంగ్లీష్ మీడియం క్రీడా మైదానంలో గత మూడు రోజులుగా కాండ్ర సతీష్ నాయుడు యువ నేస్తం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బల్ పోటీలలో విజేతలుగా బిట్రగుంట లిటిల్ ఇంగ్లాండ్ టీం నిలిచింది. విజేతలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కాండ్ర సతీష్ నాయుడుతో కలిసి 30 వేల రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిట్రగుంట క్రీడలకు పుట్టినిల్లు అని ఆంగ్లేయుల కాలం నుండి లిటిల్ ఇంగ్లాండ్ గా పేరు గాంచిందన్నారు. నాటి క్రీడా స్ఫూర్తిని నేటి యువత పునికి పుచ్చుకొని బిట్రగుంట ఖ్యాతిని దిశ దశల వ్యాపింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బాపట్ల వెంకటపతి పీట్ల ప్రత్యూష బాజీ యువ నేస్తం సభ్యులు పాల్గొన్నారు.

దళితుల భూములను దళితులకు అప్పగించాలి: సీపీఐ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు కి చెందిన1287/3 సర్వే నెంబర్ గల 8 ఎకరాల భూమి ని గతంలో దళితులకు ఇచ్చారని తిరిగి ఆ భూమిని దళితులకే ఇవ్వాలని సీపీఐ నాయకులు కోరారు. మండల పరిధిలోని కరేడు కి చెందిన1287/3 సర్వే నెంబర్ గల 8 ఎకరాల భూమి ని 1998 సంవత్సరం లో ప్రభుత్వం వారు 34 మంది దళితులకు ఏర్పాటు చేశారని, అయితే వాటిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దళితులకు చెందకుండా చేస్తున్నారని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. సీపీఐ నాయకులు హుస్సేన్ ,బూసి సురేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య శనివారం ఆ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు చెందాల్సిన భూములను బలవంతంగా లాక్కొని వాళ్లకు చెందకుండా చూస్తున్న వ్యక్తులకు వారికి సహకరిస్తున్న ఉలవపాడు తహశీల్దార్ ల పై చర్యలు తీసుకునే వరకు విడతల వారీగా నిరసనలు వ్యక్తం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

సోమిరెడ్డి ప్రవర్తనను ఎప్పటికీ మర్చిపోరు..

వైసీపీ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోమిరెడ్డి పోలీసులపై అతి ప్రవర్తనను పోలీస్ అసోసియేషన్లు ఎప్పటికీ మర్చిపోవని, .సోమిరెడ్డి పని అయిపోవడంతో, తన వైఫల్యాలను పోలీసులపై, అధికారులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకట శేషయ్య యాదవ్, ముత్తుకూరు మండల ఉపాధ్యక్షుడు పొలిరెడ్డి చిన్నపరెడ్డి, టి.పి.గూడూరు వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, కోవెరపాళెం సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు, వైసీపీ నాయకులు చీకుర్తి నరసయ్య, కప్పిర సురేష్ యాదవ్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయనపై ధ్వజమెత్తారు. వారు మాట్లాడుతూ సోమిరెడ్డి తమ కార్యకర్తల జోలికి వస్తే వీరసింహారెడ్డి సినిమా చూపిస్తానంటున్నాడని, అసలు టిడిపి నాయకులు అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని తమ జోలికి రాకూడదని చెప్పదలుచుకున్నాడా? సోమిరెడ్డి పెద్ద అవినీతి పరుడని, సోమిరెడ్డి కొడుకు రాజగోపాల్ రెడ్డి కూడా అదే కోవకుచెందిన వాడని, సోమిరెడ్డి వెంట ఉన్న నాయకులు కూడా అలాంటి వారే అన్నారు. సాక్షాత్తు ముత్తుకూరు మండల టీడీపీ కన్వీనర్ తన వ్యాపార లాభాపేక్ష కోసం ట్యాంకర్ల ద్వారా ఆయిల్ కంపెనీలకు నీళ్లు అమ్ముతూ, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ దొరికిపోయిన దొంగ కాదా? అని ప్రశ్నించారు. మండల కన్వీనర్లు, మండల స్థాయి నాయకులు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతుంటే, టీడీపీలో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఎలా వ్యవహరిస్తారో ఊహించుకోగలమన్నారు. మనుబోలు మండల టీడీపీ నాయకులు వడ్ల దొంగతనానికి పాల్పడటం, రైతు ల ను నట్టేట ముంచి, ధాన్యం అమ్మకాల్లో చేతివాటం చూపించి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చారన్నారు. పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి అనే వ్యక్తి టీడీపీ ముత్తుకూరు మండల కన్వీనర్ గా వ్యవహరిస్తూ, పట్టపగలు విద్యుత్ చౌర్యానికి పాల్పడినా ఆధారాలతో సహా పోలీసులకు పట్టుబడినా, వారి జోలికి వస్తే సహించబోమంటూ సోమిరెడ్డి ఆవేశపడుతున్నాడన్నారు. సోమిరెడ్డి దొంగలను సమర్థించడం, ఏమాత్రం సమంజసంగా కనిపించడం లేదన్నారు. సోమిరెడ్డి పోలీసులపై అతి ప్రవర్తనను పోలీస్ అసోసియేషన్లు ఎప్పటికీ మర్చిపోవని, సోమిరెడ్డి పని అయి పోవడంతో, తన వైఫల్యాలను పోలీసులపై, అధికారులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నా దన్నారు. వెంకటాచలంలో గొప్ప బహిరంగ సభకు అందరూ తరలి రావాలని పిలుపునిస్తే, సోమిరెడ్డికి 50 మంది కూడా రాలేదంటేనే సోమిరెడ్డి పరిస్థితి ఎంత అధోగతి పాలయ్యిందో అర్థం చేసుకోగలమన్నారు. సోమిరెడ్డి నెల్లూరు నుండి కూలి జనాన్ని పిలిపించి, వారికి కండువాలు వేసి, తమ పార్టీలో వలసలు ప్రారంభమయ్యాయని చెప్పుకునే ప్రయత్నం వికటించి, నవ్వుల పాలయ్యాడన్నారు. సోమిరెడ్డి ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని, ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవు చెబుతున్నామన్నారు.

కానిస్టేబుల్ పరీక్షా కేంద్రాల్లో బందోబస్త్ కట్టుదిట్టం: ఎస్పి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా 22 న నిర్వహించబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షాకేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని యస్.పి. విజయరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులు, కోఆర్డినేటర్ లతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించిన యస్.పి ఎటువంటి అవాంఛనీయ సంఘటలకు తావులేకుండా పోలీస్ శాఖ సమాయత్తం అవుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 52 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా పరిధిలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాల సమన్వయంతో అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తప్పక సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా హాజరు కావాలన్నారు. ప్రతి సెంటర్‌లో పోలీసు సిబ్బందితో పాటు అదనంగా రక్షక్ మొబైల్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని, పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు. మొబైల్స్ , ఇతర డిజిటల్ పరికరాలు అనుమతించ కూడదని ఆదేశాలు జారీ చేశారు.

సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రంలోనిజడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో గంగవ రపు రామానాయుడు, మందాడి నర సింహులు నాయుడు జ్ఞాపకార్థం సంక్రాంతి క్రీడా పోటీ లను గంగవరపు శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బీబీజాన్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. క్రీడా పోటీలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని, క్రీడలు వలన మానవ సంబంధాలు మెరుగవుతాయన్నారు. శనివారం వాలీబాల్, షటిల్, మొదలైన పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వాలీబాల్ 10 కబడి పది షటిల్ 15 మొత్తం 35 టీంలు పాల్గొన్నాయని గంగవరపు శ్రీధరనాయుడు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి గ్రామ వైస్ సర్పంచ్ గంగవరపు చెన్నప్ప నాయుడు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, నాయబ్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, ఆదికట్ల పుల్లయ్య, గంగినేని కొండలరావు, గంగినేని శ్రీనివాసులు నాయుడు,సోమల మాధవరెడ్డి, నాగిరెడ్డి, హరి కండ్రిక మాజీ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని వెంగళరావు నగర్ నగరపాలక సంస్థ పాఠశాలలో కరణం హజర త్ నాయుడు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత రక్తదాన ఉద్యమంలో మరింత క్రియా శీలకంగా పాల్గొని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ఆకాంక్షలకు అను గుణంగా పరిపాలన అందిస్తున్నారని వివరించారు. యువత దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి మంచి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరణం మంజుల, కాసా వరప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

నూరుబాషా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూరుబా షా సంఘం జిల్లా అధ్యక్షు లు షేక్ సలీమ్ ఆధ్వర్యం లో రాజ్యసభ స భ్యులు బీద మస్తా న్ రావుని అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలసి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూరుబాషా సంఘం క్యాలెండర్ ను బీద మస్తాన్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూరుబాషల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, భవిష్యత్తులో నూరుబాషాలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని , ప్రభుత్వ పరంగా ఉన్న సంక్షేమ పథకాలను అందరికి అందేట్లు చేస్తానని ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూరుబాషా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, బాబర్ జాన్ , హుస్సేన్ సాహెబ్ , మస్తాన్ సాహెబ్, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ , షేక్ షరీఫ్, అంకయ్య పాల్గొన్నారు.

ఎస్‌టిలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి లోని యాసి న్ స్టూడియో అధినేత షేక్ ఖజారసూల్ ప్రధ మ వర్ధంతి సందర్భం గా కలిగిరి పంచాయతీలోని ఎస్టీ కాలనీలో యాసిన్ జ్ఞాపకార్థం ఆయన స్నేహి తులు జై గౌడ్ మండల గౌడ్ అధ్యక్షులు పంది మాల్యాద్రి గౌడ్, ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో పంచాయతి సర్పంచ్ రాగి దివ్య చేతుల మీదగా 85 మందికి దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ మంచి స్నేహితుడిని కోల్పో యామని ఆవేదనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ మండల అధ్యక్షులు మాల్యాద్రి గౌడ్,కాటం భాస్కర్ రెడ్డి,పోలయ్య, గౌస్ పీర్,మహేష్, మాలి,ప్రసాద్, రాజశేఖర్,జిలాని,వేమయ్య, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి దేవస్థానంను దర్శించుకున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంను శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు.ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి ఆశీస్సులతో సేవాదళ్ అధ్యక్షుడిగా గిరిధర్ రెడ్డిని నియ మించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ అలహరి విజయ్ కుమార్ , దాట్ల చక్ర వర్ధన్ రెడ్డి, సాయి సునీల్, నరేష్, వేణు నాయుడు, వాకా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భోగి మంటల వేడుకల్లో మాజీ ఉప రాష్ట్రపతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని తన కుమారుడి నివాసం లో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఉప రాష్ట్రపతి ముప్ప వరపు వెంకయ్యనాయుడు భోగి వేడుకల్లో పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ సూపరింటెండెంటు తిరువూరు మున్సిపాల్టీ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర కార్పొరేషన్ పీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న సూపరింటెం డెంట్ డీ. బాలకృష్ణను ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపా లిటీ కమిషనర్ గా నియమించారు. ఈ మేరకు గురువా రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారు లు ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండేళ్లుగా కార్పొరేషన్ పీఆర్వోగా బాలకృష్ణ సమర్థవంతంగా పనిచేస్తున్నారు. నూతనంగా కమిషనర్ గా ఆయన నియమించడంతో పలువురు ఉద్యోగులు, అధికారులు ఆయనకు అభినంద నలు తెలిపారు.

భారీ వాహనాల రాకపోకలు

ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లో 16 డివిజన్ ఆదిత్య నగర్ చిల్డ్రన్స్ పార్క్ ఇటీవ ల కాలంలో అనధికారి కంగా భారీ సిమెంట్ ట్యాంకర్లు ఇష్టానుసారం తిరుగుతూ ప్రమా దాలు ట్రాఫిక్ ట్రాఫిక్ సమస్యలు కారణమవు తున్నాయని కృష్ణపట్నం పోర్టు నుండి జాతీయ రహదారి పోవాల్సిన ట్యాంకర్లు చిల్డ్రన్స్ పార్క్ ముత్తుకూరు రోడ్ సెంట్రల్ మీదగా వెళుతున్నాయని అసలే రద్దీ ప్రాంతం అయ్యి నిత్యం ఈ ట్యాంకర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు కూడా మొదలవు తున్నాయని వెంటనే సమస్య పరిష్కరించాలని నగర ట్రాఫిక్ డీఎస్పి సుభానిని సిపిఎం నాయకులు కాయం శ్రీనివాసులు, గజ్జ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, బాబు, రఘు కలిసి వినతిపత్రం అందించారు.

జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఎం 16వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ముత్తుకూరు రోడ్డు సెంటర్లో జీవోని భోగి మంటల్లో తగలబెట్టారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న కాయం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు ప్రజా సమస్యల మీద పోరాడుతున్న ప్రజా సంఘాలు అనేక రాజకీయ పార్టీలు గొంతు నొక్కి జీవో అని అన్నారని, ప్రజలు తమ నిరసన తెలియజేయడానికి కూడా హక్కు లేదా? అని ప్రశ్నించారు.